రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతుంది

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎర్రుపాలెం, మార్చి 27: రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో నిరంకుశ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల గొంతును సీఎం రేవంత్‌రెడ్డి నొక్కుతున్నారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని గుంటుపల్లిగోపవరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సర్పంచ్‌లను అరెస్టులు చేస్తూ రాచరిక పాలనను సాస్తున్నారని విమర్శించారు. యరమల రేణుక, శీలం జయలక్ష్మి, శీలం రాధ, కొమ్ము గోపాలరావు, కత్తి మోహన్‌రావు, యన్నం శ్రీనివాసరెడ్డి, శీలం కవిత, సేగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, అనుమోలు సాంబశివ రావు, సంక్రాంతి కృష్ణారావు, మల్లికార్జున్‌రెడ్డి, తిరుపతిరావు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

'ఓపెన్ థియరీ' పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

ఖమ్మం అర్బన్, మార్చి 25: తెలంగాణ ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ థియరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి సూచించారు. ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 20 నుంచి 26 వరకు నిర్వహించే ఈ పరీక్షలకు టెన్త్‌లో 655 మంది కోసం, ఇంటర్‌లో 898 మంది కోసం చెరో నాలుగు కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు వివరించారు. డీఈవో సోమశేఖరశర్మ, డీఎంహెచ్‌వో కళావతిబాయి, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

వీ.ఎం.బంజరలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పెనుబల్లి, మార్చి 27: మండలంలోని వీ.ఎం.బంజర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1974-75లో పదో తరగతి చదివిన విద్యార్థులు గురువారం సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని తుమ్మలపల్లి పూర్వ విద్యార్థి కమలాకర్‌రావు స్వగృహంలో సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. 50 సంవత్సరాల తర్వాత కలవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వెంకటేశ్వరరావుకు పరామర్శ

సత్తుపల్లిటౌన్, మార్చి 27: మండలంలోని రేజర్ల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వీసంపల్లి వెంకటేశ్వరరావుకు ఇటీవల పాము కాటు వేయడంతో ఖమ్మం పట్టణంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గురువారం ఆయనను ఖమ్మం ఆసుపత్రిలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఏఎంసీకి రేపటి నుంచి సెలవులు

రఘునాథపాలెం, మార్చి 27: ఖమ్మం వ్యవసాయ మార్కెట్ (ఏఎంసీ)కు శనివారం నుంచి మంగళవారం వరకు వరుసగా నాలుగు రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ గ్రేడ్-1 కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం అమావాస్య, ఆదివారం ఉగాది, సోమవారం, మంగళవారాల్లో రంజాన్ పండుగల రీత్యా సెలవులు ప్రకటించినట్లు వివరించారు. ఏప్రిల్ 2వ తేదీ బుధవారం నుంచి మార్కెట్లో కొనుగోళ్లు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు.

వరి కోతలను సరైన పద్ధతిలో చేపట్టాలి: డీటీవో

అవగాహన కల్పిస్తున్న డీటీవో వెంకటరమణ

రఘునాథపాలెం, మార్చి 27: హార్వెస్టర్లతో చేపట్టే వరి కోతలను సరైన పద్ధతిలో నిర్వహించాలని డీటీవో వెంకటరమణ సూచించారు. యాసంగి వరి కోతలు మొదలైన నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని హార్వెస్టర్ల యజమానులు, డ్రైవర్లతో జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వరి కోతల పేరుతో ఇష్టానుసారంగా ధరలు నిర్ణయించి రైతులను మోసం చేయవద్దని సూచించారు. హార్వెస్టర్‌ను వరి మళ్లలో తిప్పే సమయంలో పంటకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏఎంవీఐ స్వర్ణలత, సిబ్బంది పాల్గొన్నారు.

'న్యూఇరా'లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

విద్యార్థులతో పాఠశాల చైర్మన్ రమణారావు

ఖమ్మం అర్బన్, మార్చి 27: నగరంలోని న్యూఇరా పాఠశాలలో యూకేజీ నుంచి 5వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు గురువారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. పాఠశాల బాధ్యులు మాట్లాడుతూ.. జీవితంలో గెలవడానికి విద్యే అత్యుత్తమ ఆయుధమని గుర్తుచేశారు. క్రమశిక్షణ, శ్రద్ధతో చదువుకుంటే గొప్ప భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. పాఠశాల చైర్మన్ ఇంజం వెంకటరమణరావు, డైరెక్టర్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ స్కూటీగా పెట్రోల్ స్కూటీ..
ఖమ్మం ఐటీఐ విద్యార్థుల ప్రయోగం

ఖమ్మం అర్బన్, మార్చి 27: పెట్రోల్‌తో నడిచే స్కూటీని ఎలక్ట్రికల్ స్కూటీగా మార్చి టెస్ట్ డ్రైవ్ చేశారు నగరంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలోని విద్యార్థులు. డాక్టర్ రెడ్డీస్ సంస్థ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ వెహికల్ సర్వీస్ టెక్నాలజీపై ఖమ్మం ఐటీఐలో పది రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎలక్ట్రికల్ స్కూటీని విద్యార్థులు టెస్ట్ డ్రైవ్ చేశారు. అనంతరం ఐటీఐ, డిప్లొమా పూర్తి చేసిన 40 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. సంస్థ ప్రతినిధులు భవ్య, వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా 'బాగం'

ఖమ్మం కమాన్‌బజార్, మార్చి 27: తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా బాగం హేమంతరావు ఎన్నికయ్యారు. నిజామాబాద్‌లో ఇటీవల జరిగిన రాష్ట్ర మహాసభల్లో సంఘం ప్రతినిధులు ఆయనను మరోసారి అధ్యక్షుడిగా ఎన్నున్నారు.

'అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి'

ఖమ్మం కమాన్‌బజార్, మార్చి 27: అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వమే న్యాయం చేయాలని రాష్ట్ర అగ్రిగోల్డ్ బాధితుల సంఘం నాయకులు యర్రా బాబు, తాటి వెంకటేశ్వరరావు కోరారు. నగరంలోని గిరిప్రసాద్ భవన్‌లో గురువారం జరిగిన ఆ సంఘం సమావేశంలో వారు మాట్లాడారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

వేములవాడ రైతులకు పరిహారం ఇవ్వాలి: వద్దిరాజు

రైల్వేశాఖ మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ వద్దిరాజు

ఖమ్మం, మార్చి 27: దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన తెలంగాణలోని వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో ప్రతిపాదిత రైలుమార్గంలో భూములు కోల్పోతున్న రైతులకు సముచిత రీతిలో నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కోరారు. ఈ మేరకు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను గురువారం పార్లమెంటులోని ఆయన చాంబర్‌లో కలిసి వినతిపత్రం అందించారు.

వద్దిరాజును కలిసిన హెచ్‌సీయూ విద్యార్థి నాయకుడు

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూములు అన్యాక్రాంతం కాకుండా పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిందిగా అఖిల భారత ఓబీసీ విద్యార్థి సంఘం నాయకుడు రాకేశ్ దత్తా కోరారు. ఈ మేరకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను గురువారం కలిసి విజ్ఞప్తి చేశారు.

'వద్దిరాజు'కు జర్నలిస్టు సంఘాల ధన్యవాదాలు

ఖమ్మం, మార్చి 27: జర్నలిస్టులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసే రైల్వే రాయితీ పాస్‌లను పునరుద్ధరించాలన్న డిమాండ్‌ను రాజ్యసభలో గురువారం ప్రస్తావించిన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ), టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) సంఘాలు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయా సంఘాలు గురువారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశాయి. అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులు 50 శాతం రాయితీతో రైళ్లలో ప్రయాణించే అవకాశాన్ని కేంద్రం ప్రభుత్వం గతంలో కల్పించిందని, కరోనా తరువాత ఆ సౌకర్యాన్ని ఎత్తివేసిందని గుర్తుచేశారు. రైల్వే రాయితీ పాసుల పునరుద్ధరణ అంశాన్ని రాజ్యసభలో ప్రస్తావించినందుకు, రేల్వే మంత్రికి ప్రత్యేకంగా విన్నవించినందుకు వద్దరాజుకు ఆయా సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

మిర్చి రైతు బలవన్మరణం

పంటకు గిట్టుబాటు లేక, అప్పు తీర్చే మార్గం లేక ఉరి వేసుకుని ఆత్మహత్య

రైతు ఉప్పలయ్య(ఫైల్)

ఖమ్మం రూరల్, మార్చి 26: మార్కెట్‌లో విక్రయించిన మిర్చి పంటకు ఆశించిన ధర రాకపోవడం, పంట సాగుకు చేసిన అప్పు తీర్చే మార్గం లేకపోవడంతో తీవ్ర మనోవేదనతో ఓ రైతు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెం గ్రామంలో గురువారం వెలుగుచూసింది. రూరల్ పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బోనగిరి ఉప్పలయ్య(43) తన కున్న 1-20 గుంటల సొంత భూమితోపాటు మరో నాలుగెకరాల భూమి కౌలుకు తీసుకొని మిర్చి సాగు చేశాడు. చేతికొచ్చిన పంటను ఈ నెల 25వ తేదీన ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు తీసుకెళ్లి విక్రయించాడు. పంటకు ఆశించిన మేర ధర లేకపోవడం.. పంట సాగు కోసం చేసిన అప్పులు తీర్చడానికి అవసరమైన డబ్బులు రాకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. బుధవారం ఉదయం ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయిన ఉప్పలయ్య తాను కౌలుకు తీసుకున్న భూమిలోనే వేప చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న ఉప్పలయ్య భార్య ఉపేంద్ర, కుమారుడు మల్లేశ్, బంధువులు, గ్రామస్తులతో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతిచెందాడు. అతడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. భార్య ఉపేంద్ర ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. తన భర్త మరణంపై ఎలాంటి అనుమానం లేదని, కేవలం గిట్టుబాటు ధర రాకపోవడం, అప్పుల బాధతోనే ఆత్మహత్య చేసుకున్నాడని, ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆదుకోవాలని విలపిస్తూ కోరింది. భార్య ఉపేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రూరల్ పోలీసులు విచారణ చేపట్టారు.

'ఉపాధి' అక్రమాలు వెలుగులోకి..

తిరుమలాయపాలెం, మార్చి 27: మండలంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీపై గురువారం తిరుమలాయపాలెంలో అధికారులు ప్రజావేదిక నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.5.78 కోట్లతో చేపట్టిన 682 పనుల వివరాలను ప్రజావేదిక సభలో వెల్లడించారు. సామాజిక తనిఖీల్లో ఎన్ఆర్ఈజీఎస్ పనుల్లో పలు అవకతవకలు వెలుగుచూశాయి. గత ఏడాది జరిగిన సామాజిక తనిఖీల్లో వెలుగుచూసిన అక్రమాలపై సరైన చర్యలు తీసుకోలేదని ప్రజావేదికలో అధికారులను పలువురు ప్రశ్నించారు. సిబ్బంది పాల్గొన్నారు.

మైక్రో ఫైనాన్స్ వేధింపులను అరికట్టాలి

మధిర, మార్చి 27: మైక్రో ఫైనాన్స్ కంపెనీ వేధింపులను అరికట్టాలని సీపీఎం మండల కార్యదర్శి మందా సైదులు కోరారు. గురువారం స్థానిక ఎంప్లాయిస్ కాలనీలో కొంగల జ్యోతి మధిర పట్టణంలోని ఐరిప్ ఫైనాన్స్ బ్యాంక్ నుంచి లోను తీసుకుంది. 17 నెలల క్రితం లోన్ తీసుకొని ఇప్పటివరకు 15 వాయిదాలు చెల్లించారు. 16వ వాయిదా చెల్లించడానికి కొద్ది రోజులు టైం కావాలని ఫైనాన్స్ వారిని కోరారు. ఒప్పుకొని ఐరిప్ సిబ్బంది లోన్ డబ్బులు వెంటనే చెల్లించాల్సిందిగా పదేపదే ఫోన్ కాల్స్ ద్వారా ఒత్తిడి చేస్తూ ఇబ్బంది పెడుతున్నారని జ్యోతి కుటుంబ సభ్యులు వాపోయారు. సమస్య తెలుసుకునేందుకు వెళ్లిన సీపీఎం పార్టీ బృందానికి వారి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా మందా సైదులు మాట్లాడుతూ.. ఫైనాన్స్ కంపెనీల వేధింపులు పెరుగుతున్నాయని, తట్టుకోలేని వినియోగదారులు ఆత్మహత్యలకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వేధింపులపై పోలీస్ శాఖ జోక్యం చేసుకొని అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో తేలపోలు రాధాకృష్ణ, వడ్రానపు మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పరిశీలించిన ఆర్డీవో

ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న ఆర్డీవో

కూసుమంచి, మార్చి 27: ప్రభుత్వ భూములు, ఆక్రమిత భూములను ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు గురువారం పరిశీలించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారికి నోటీసులు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జీళ్లచెరువు, జుర్రుల్‌రావుపేట, గట్టుసింగారం ప్రాంతాల్లో పర్యటించి ఖాళీగా ఉన్న భూములు, ఆక్రమిత భూముల వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ కరుణ శ్రీ, ఆర్ఐలు రాము, జ్యోతి, సర్వేయర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి సారించాం

ఖమ్మం రూరల్, మార్చి 27: మండలంలోని సాగునీటి ఎద్దడి తలెత్తే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించామని కూసుమంచి ఏడీఏ సరిత అన్నారు. గురువారం మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుదిమళ్ల, వెంకటగిరి గ్రామాల్లోని పంట పొలాలను ఆమె పరిశీలించారు. మక్క పంట కోతలు, వరి పొలాల్లో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి ఉమా నగేష్, ఇరిగేషన్ ఏఈ సీతారంప్రసాద్, ఏఈవో ఆదర్శ్, లక్కర్ మోహన్‌రావు, రైతులు దగ్గుపాటి కృష్ణ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

'సన్న బియ్యం' నిల్వలు తనిఖీ చేసిన డీఎస్‌వో

రఘునాథపాలెం, మార్చి 27: ఖమ్మం అర్బన్‌లో రేషన్ షాపులకు చేరిన సన్న బియ్యం నిల్వలను జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్ తనిఖీ చేశారు. ఖమ్మం కాల్వొడ్డు ప్రాంతాల్లోని 1, 2, 46 షాపులను గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. షాపులను శుభ్రంగా ఉంచాలని, నల్ల పట్టా వేసిన తరువాతే స్టాకును దించాలని సూచించారు. అంతేగాక స్టాకు బోర్డు, రిజిస్టర్లను తప్పక పాటించాలని ఆదేశించారు. సన్నబియ్యం పంపిణీ నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీలు ఉంటాయన్నారు. ఖమ్మం రూరల్ డీటీ విజయ్‌బాబు, రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకదాని శ్రీనివాసరావు, సత్తార్ పాల్గొన్నారు.

సన్న బియ్యం నిల్వలను పరిశీలిస్తున్న డీఎస్‌వో చందన్‌కుమార్

వ్యాపార విస్తరణ దిశగా అడుగులు వేయాలి

విజయ డెయిరీ పార్లర్ ప్రారంభిస్తున్న కలెక్టర్

ఖమ్మం, మార్చి 27: వ్యాపార విస్తరణ దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. ఖమ్మంలోని పాత డీఆర్‌డీఏ ఆఫీసు రోడ్డులో ఏర్పాటు చేసిన విజయ డెయిరీ పార్లర్‌ను గురువారం ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారులకు నాణ్యమైన పాలు, పాల పదార్థాలను విక్రయిస్తూ మంచి లాభాలు ఆర్జించాలని సూచించారు. డెయిరీ డీడీ మోహన్ మురళీ, డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు.

'భీమా జ్యువెల్స్'లో ఉగాది ఆఫర్లు

BHIM A JEWELS
GOLD • DIAMONDS • SILVER • PLATINUM
INDIA • UAE
SINCE 1925

రఘునాథపాలెం, మార్చి 27: భారతదేశంలోనే ప్రముఖ రిటైల్ జ్యువెల్లర్ సంస్థ భీమా జ్యువెల్స్ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ఆఫర్లను కస్టమర్ల ముందుకు తెచ్చింది. ఖమ్మం నగరంలోని భీమా జ్యువెల్స్ వేదికగా బంగారం, వెండి, వజ్రాభరణాలపై అద్భుతమైన ఆఫర్లు, భారీ డిస్కౌంట్లను ప్రకటించింది. బంగారు ఆభరణాలకు మేకింగ్ చార్జీలపై 35 శాతం వరకు తగ్గింపునిస్తోంది. డైమండ్ జ్యువెల్లరీల్లో క్యారెట్‌కు 20 శాతం వరకు తగ్గింపును ప్రకటించింది. వెండి నగలపై కిలోగ్రాముకు ఫ్లాట్ రూ.5 వేలు తగ్గింపు ఇస్తున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అభిషేక్ బిందుమాధవ్ పేర్కొన్నారు. ఉగాది సీజన్‌లో కస్టమర్లకు నాణ్యమైన బంగారు, వెండి, వజ్రాభరణాలను అందుబాటులోకి తీసుకరావాలనే ఉద్దేశంతోనే ఈ ప్రత్యేక ఆఫర్లను తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారులను కోరారు.

జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా 'తొండపు'

జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్‌గా విజయశాంత, ప్రధాన కార్యదర్శిగా దిలీప్

ఖమ్మం లీగల్, మార్చి 27: ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం ఉత్కంఠ భరితంగా జరిగాయి. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తొండపు వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఆయన తన సమీప ప్రత్యర్థి వెంకటేశ్వరగుప్తాపై 168 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. అలాగే, వైస్ ప్రెసిడెంట్‌గా మోతుకూరి విజయశాంత తన సమీప ప్రత్యర్థి ఎస్‌కే జానీమియాపై 6 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అలాగే, ప్రధాన కార్యదర్శిగా గద్దల దిలీప్ తన సమీప ప్రత్యర్థి రవికుమార్‌పై 39 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. స్పోర్ట్స్ సెక్రటరీగా కేవీవీ లక్ష్మి, గ్రంథలయ సెక్రటరీగా ఎస్.రాంబాబు గెలుపొందారు. ఫలితాల అనంతరం న్యాయవాదులు సంబరాలు చేసుకున్నారు. న్యాయవాదుల సమస్యల పట్ల అంకితభావంతో పనిచేస్తామని నూతన కార్యవర్గ బాధ్యులు తెలిపారు. అలాగే, జాయింట్ సెక్రటరీగా మేకల నవీన్‌కుమార్, ట్రెజరర్‌గా నర్సింహారావు, మహిళా ప్రతినిధిగా పీ.ఇందిరాలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సోమశేఖర శర్మ ప్రకటించారు.

'సెర్ప్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు'

మామిళ్లగూడెం, మార్చి 27: సెర్ప్ లక్ష్యాల సాధనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్ పేర్కొన్నారు. 'సెర్ప్ కార్యక్రమాల అమలు - నిర్వహణ'పై పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి, సెర్ప్ సీఈవో దివ్యతో కలిసి ఆయా జిల్లాల కలెక్టర్లతో గురువారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. సెర్ప ద్వారా నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను గణనీయంగా పెంచాలని సూచించారు. ఖమ్మం నుంచి కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ.. జిల్లాలో ఈ యాసంగి ధాన్యాన్ని కొనేందుకు గతంలో 37 ఐకేపీ కోనుగోలు కేంద్రాలను ఇప్పుడు 137కు పెంచినట్లు వివరించారు. డీఆర్‌డీవో సన్యాసయ్య, పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, డీఈవో సోమశేఖరశర్మ, గిరిజన సంక్షేమ శాఖ డీడీ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జేవీఆర్ ఓసీ ఉద్యోగులకు అభినందన

సత్తుపల్లిటౌన్, మార్చి 27: సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జేవీఆర్ ఓసీలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో యాజమాన్యం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 112 లక్షల టన్నులు సాధించిన సందర్భంగా జేవీఆర్ ఓసీలో ఉద్యోగులకు సింగరేణి కోల్‌మెన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) తరపున గురువారం అభినందనలు తెలిపారు. తీగల క్రాంతికుమార్, నాగప్రకాశ్, కాచర్ల సమ్మయ్య, సకినాల సమ్మయ్య, రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు, కోటి, సురేష్, ఐ.వీ.రెడ్డి, రామచందర్, దావుద్, నరేందర్, ఖాజామొహనుద్దీన్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

నారాయణకు పరామర్శ

బోనకల్లు, మార్చి 27: మండలంలోని తూటికుంట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల రైతుబందు కన్వీనర్ వేమూరు ప్రసాద్ తండ్రి నారాయణను జిల్లా పరిషత మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, బీఆర్ఎస్ నాయకులు గురువారం పరామర్శించారు. కొంతకాలంగా అనారోగ్యానికి గురైన నారాయణ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మొండితోక జయాకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు ఉన్నారు.

హామీల అమలుకు కట్టుబడి ఉండాలి

ఖమ్మం రూరల్, మార్చి 27: కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు గుర్రం అచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ నాయకులతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు.

తిరుమలాయపాలెం, మార్చి 27: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని కోరుతూ గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షేక్ శిలార్ సాహెబ్‌కు సీపీఐఎంఎల్ మాస్‌లైన్ మండల కమిటీ వినతిపత్రం అందజేసింది.

పేదలకు ఇంటి సామగ్రి అందజేత

మధిర, మార్చి 27: మధిరలో ప్రముఖ సంఘ సేవకుడు, ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య బృందం హెల్పింగ్ హోం పేరుతో పాత దాతల నుంచి సేకరించిన పలు రకాల సామగ్రి సేకరించారు. వాటిని కొండయ్య గృహ ప్రాంగణంలో సీనియర్ వైద్యులు డాక్టర్ రామనాథం, ప్రముఖ రంగ స్థల సమాఖ్య అధ్యక్షుడు పుతుంబాక కృష్ణ ప్రసాద్‌రావు చేతుల మీదుగా పేదలకు అందజేశారు.

ఆడపిల్ల పుట్టడం అదృష్టం

పెనుబల్లి, మార్చి 27: ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని పెనుబల్లి మండల స్పెషల్ ఆఫీసర్ పురంధర్ అన్నారు. ఐసీడీఎస్ కల్లూరు ప్రాజెక్టు ఏసీడీపీవో మెహరున్నీసా ఆధ్వర్యంలో మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామంలో ఆడపిల్లకు జన్మనిచ్చిన బాలింత బాణోతు కుందన్, రమేష్ దంపతుల గృహంలో నిర్వహించిన బేటి జన్మోత్సవ్‌లో మండల ప్రత్యేక అధికారి పురంధర్ పాల్గొని కుందన కుటుంబాన్ని అభినందించి, భర్త అత్తమామలను సన్మానించి స్వీట్‌బాక్స్ అందజేశారు.

క్రిష్టియన్లపై దాడులను అరికట్టాలి

తిరుమలాయపాలెం, మార్చి 27: తెలుగు రాష్ట్రాల్లో క్రిష్టియన్లపై జరుగుతున్న దాడులు, హత్యలను అరికట్టాలని ప్రజాసంఘాల జేఏసీ పాలేరు డివిజన్ కన్వీనర్ మందడి ఇజ్రాయేల్ డిమాండ్ చేశారు. తిరుమలాయపాలెంలో గురువారం ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో పాస్టర్ ప్రవీణ్‌ను హత్య చేయడం దారుణమని, అన్ని వర్గాల ప్రజల తీవ్రంగా ఖండించాలని కోరారు.

మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పుల్లారావు

మధిర, మార్చి 27: మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బోనకల్లు మండలం మోటమర్రి గ్రామానికి చెందిన బోజడ్ల పుల్లారావు గురువారం ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా జింకల రమేష్, ఉపాధ్యక్షుడిగా గంధం శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శిగా భైరవబట్ల రమణారావు, కోశాధికారిగా విజయ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నవోదయ ఫలితాలు విడుదల

కూసుమంచి, మార్చి 27: పాలేరు జవహర్ నవోదయలో ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలను నవోదయ విద్యాలయ సమితి గురువారం విడుదల చేసింది. 3,213 మంది పరీక్షకు హాజరు కాగా 80 మంది విద్యార్థ